GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA


# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్ Evening 6PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 98 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 3 ✦https:www.prajarepublic.com ✦ వెల - 1/- | మంగళవారం 12 నవంబర్ 2024


RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# ఏపీలో రూ.65 వేల కోట్ల

## పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత

**ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత వ్యక్తం చేసింది. రిలయన్స్ సంస్థ 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది.**

అమరావతి, :నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత వ్యక్తం చేసింది.రిలయన్స్ సంస్థ 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది. గత నెలలో ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీలను



ముంబయిలో మంత్రి నారా లోకేశ్ కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులపై అప్పుడే అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అవగాహన కుదిరింది. పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్మ్యాప్తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం జరగనుంది. రిలయన్స్ పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2.50 లక్షల మందికి ఉపాధి లంభించనుంది.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తీర్పు రిజర్వు చేసిన సీజే ధర్మాసనం

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది.

హైదరాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్పై వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది. భారాసతరపున సీనియర్ న్యాయవాది మోహన్ రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇరు వైపులా వాదనలు విని.. విచారణ ముగిస్తున్నట్లు ప్రకటించిన సీజే ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది.

# బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరు: సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

అమరావతి, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంతోపాటు కేంద్ర బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులపై స్టడీ చేయాలన్నారు. పని చేయాలనే ఆసక్తి ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు సందర్భంగా సీఎం మాట్లాడారు."సభలో ప్రతిపక్షం లేదుకదా.. మనకేముందని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు.. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో.. మనం చేసింది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక లాంటిది. అసెంబ్లీలో తమ ప్రతినిధి ఏం మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉ



ంటారు. బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరు.. గతంలో ఇదే జరిగింది. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి. ప్రభుత్వం తెచ్చే పాలసీలు, బిల్లులపై అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తాం" అని సీఎం తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల

జగన్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ఆయన స్వయంకృతాపరాధమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు



విజయవాడ, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): జగన్కు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ఆయన స్వయంకృతాపరాధమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. 151 స్థానాల్లో గెలిపిస్తే ప్రజలకు ఎన్నో మాయ-మాటలు చెప్పి ఆయన మోసం చేశారని ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "జగన్ను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో గెలిపించిన వారి తరపున పోరాడాల్సిన బాధ్యత లేదా? ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా! మైక్ ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది. జగన్ అహంకారం, అజ్ఞానం బయటపడుతోంది. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేవా? దీనికి ఆయన సమాధానం చెప్పాలి. వైకాపా ఎమ్మెల్యేలనూ ఇవే ప్రశ్నలు అడుతున్నాం. సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజ-రుకాలేదు. అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి. అప్పుడు ఎన్నికలకు వెళితే ప్రజలే బుద్ధి చెబుతారు" అని షర్మిల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టత లేదని షర్మిల అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ.1.20లక్షల కోట్లు కావాలనే అంచనా ఉండగా.. కనీసం పావు వంతు కూడా కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇది ప్రజా వంచన బడ్జెట్గా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.

# బెదిరింపులతో రైతులను భయపెట్టలేరు: కేటీఆర్

అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో జరిగిన అరె-స్టులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అర్ధరాత్రి 300 మంది పోలీసులను పంపి రైతులను అరెస్ట్ చేస్తారా..? అని ప్రశ్నించారు. రైతులను తీవ్రవాదులు అనుకుంటున్నారా? ఇదేనా ప్రజాస్వామ్య పాలన.. రైతు సంక్షేమ పాలన? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషమని ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు ( అన్నారు. లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 300 మంది పోలీసులు గ్రామానికి చేరుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో



మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులపై అక్రమ కేసులు సరికాదన్నారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీకోసం భూములు సేకరించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీ బడ్జెట్ పై ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు.. హాజరైన సీఎం, స్పీకర్

రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ కమిటీ హాల్లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ప్రారంభమైంది. సీఎం చంద్రబాబుస్పీకర్ అయ్యన్నపాత్రుడు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

అమరావతి, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ కమిటీ హాల్లో కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ప్రారంభమైంది. సీఎం చంద్రబాబుస్పీకర్ అయ్యన్న పాత్రుడు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. శాసనసభకు తొలిసారి ఎన్నికైన 84 మంది, రెండోసారి ఎన్నికైన 39 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకూ గల ప్రక్రియపై



అవగాహన కల్పించారు. ఈ సదస్సు అనంతరం సీఎం అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరగనుంది.

# సజ్జల భార్గవ్పై లుకౌట్ నోటీసులు జారీ

వైకాపా సోషల్ మీడియా కార్యకర్తల పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.



అమరావతి, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): వైకాపా సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. సజ్జల భార్గవడ్డి, అర్జున్ రెడ్డి సహా మరికొందరిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఏపీలో సజ్జల భార్గవ్ రెడ్డిపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. లుకౌట్ నోటీసులు జారీ చేయడంతో భార్గవెడ్డి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి.

# పంతాలకు పోవద్దని సీఎం రేవంత్ రెడ్డికి అప్పుడే చెప్పా: ఎంపీ డీకే అరుణ

ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డికి సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు.

వికారాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్రెడ్డి కి సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు



స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారు" అని డీకే అరుణ తెలిపారు.

# చైనా వీసా కేసు.. జగదీష్ టైట్లర్ ను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు

చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్, ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మలను దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.



నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్): చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్, ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మలకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దర్నీ దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. కాంగ్రెస్ నేత లెటర్హెడ్తో నకిలీ లేఖను సృష్టించినట్లు నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఓ చైనా టెలికాం కంపెనీ అధికారులకు వీసా నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని అభ్యర్థిస్తూ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్కు కాంగ్రెస్ నేత లేఖ రాసినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, ఫోర్జరీ లెటర్హెడ్ ఉపయోగించారని పేర్కొంటూ నాటి హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మాకెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మలపై ఐపీసీతోపాటు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మతో కలిసి జగదీష్ టైట్లర్ కుట్ర పన్నారని ఆరోపించింది. చైనా టెలికాం కంపెనీని మోసం చేసేందుకు ప్రయత్నించినట్లు అనుమానించింది. ఇందులో టైట్లర్ను సూత్రధారిగా పేర్కొంది. ఈ కేసులో గతంలో అరెస్టైన టైట్లర్ బెయిల్పై బయటకు వచ్చారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యోగాలు ఊడతాయి.. కలెక్టర్ ఆగ్రహం

ఖమ్మం మార్కెట్లో పత్తి ధరల పతనంపై కలెక్టర్ స్పందించారు. రైతుల కష్టాలపై ఈటీవీ ప్రత్యక్ష ప్రసారం చూసి కలెక్టర్ ముజిమిల్ ఖాన్ మార్కెట్కు వెళ్లారు.



**ఖమ్మం, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** ఖమ్మం మార్కెట్లో పత్తి ధరల పతనంపై కలెక్టర్ స్పందించారు. రైతుల కష్టాలపై ఈటీవీ ప్రత్యక్ష ప్రసారం చూసి కలెక్టర్ ముజిమిల్ ఖాన్ మార్కెట్కు వెళ్లారు. వ్యాపారులు ఇష్టానుసారం పత్తి కొనుగోలు చేస్తున్నారంటూ రైతులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గిట్టుబాటు ధర రావడం లేదని వాపోయారు. దీంతో అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యోగాలు ఊడుతాయని మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిని హెచ్చరించారు.ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పత్తి ధరలు మళ్ళీ పడిపోయాయి. క్వింటా రూ.6,100కు పడిపోయింది. వ్యవసాయ మార్కెట్కు దాదాపు 20 వేల బస్తాల పత్తి వచ్చింది. పత్తి ధరలు పడిపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాదితో పోలిస్తే భారీగా ధరలు పడిపోయాయని రైతులు అంటున్నారు.

# ఆ ముగ్గురే కీలకం.. వర్రా రవీందర్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు

వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.



**కడప, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెల్లడయ్యాయి. "ఐప్యాక్ టీమ్ కంటెంట్ ఇస్తే ఫేస్బుక్లో పోస్ట్ చేసేవాళ్లం. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్లో పోస్ట్ చేసేవాళ్లం. వైకాపాకు వ్యతిరేకంగా మాట్లాడేవారిని లక్ష్యంగా చేసుకొని.. నాయకులు, వారి కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టాం. వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ వివేక్రెడ్డి సూచనలతోనే పోస్టులు. సజ్జల భార్గవరెడ్డి బాధ్యత తీసుకున్నాక మరింత రెచ్చిపోయాం. జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని భార్గవరెడ్డి బెదిరించాడు. 2023 నుంచి నా ఫేస్బుక్ ఐడీతో భార్గవరెడ్డి పోస్టులు పెట్టేవారు. షర్మిల, సునీత, విజయమ్మపై అసభ్యకర పోస్టులు పెట్టాం. ఆ పోస్టులు పెట్టాలని అవినాష్ పీఏ రాఘవరెడ్డి మాకు కంటెంట్ ఇచ్చారు. ఎలాంటి పోస్టులు పెట్టాలనేది అవినాష్రెడ్డి, రాఘవరెడ్డి చర్చించేవారు. పవన్, ఆయన పిల్లల పై అసభ్యకరమైన పోస్టులు పెట్టా. వైకాపా సోషల్ మీడియాలో భార్గవరెడ్డి, అర్జున్రెడ్డి, సుమారెడ్డి కీలకం" అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. వర్రా రవీంద్రరెడ్డి %=వ౧౧౨%)ని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీంద్రరెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు.

# అత్యవసర పరిస్థితుల్లో విధులు.. 30 మంది సభ్యులతో 'స్వాట్ టీమ్' ఏర్పాటు

అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితులలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న 30 మంది పోలీసు సిబ్బందితో 'స్వాట్ టీమ్'ను పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.



**విశాఖ, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న 30 మంది పోలీసు సిబ్బందితో 'స్వాట్ టీమ్' ను పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆందోళనకారులు, నిరసనకారులను అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ఈ స్వాట్ టీం ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. విశాఖ కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న స్వాట్ టీంతో జిల్లా ఎస్పీ మాట్లాడారు.30 మందితో ఉన్న ఈ బృందంలో మహిళా సిబ్బంది సైతం ఉన్నారని ఎస్పీ తెలిపారు. వీరంతా ప్రత్యేకమైన యూనిఫామ్ ధరించి విధులు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా వారికి అందించిన హెల్మెట్, లారీ, స్టోన్ గార్డ్, లాంగ్ రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్, గ్యాస్ న్, రైట్ గేర్ ఎక్విప్మెంట్ను ఎస్పీ తనిఖీ చేశారు. ఆందోళనకారులను వాహనాలు ఎక్కించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను ఎస్పీ వివరించారు. స్వాట్ టీం తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు.



# ఏపీ బడ్జెట్పై ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు.. హాజరైన సీఎం, స్పీకర్

రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ కమిటీ హాల్లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.




**అమరావతి, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ కమిటీ హాల్లో కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు స్పీకర్ అయ్యన్న పాత్రుడు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకు శిక్షణ ఇవ్వనున్నారు. శాసనసభకు తొలిసారి ఎన్నికైన 84 మంది, రెండోసారి ఎన్నికైన 39 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకూ గల ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సదస్సు అనంతరం సీఎం అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరగనుంది.

# నాలుగైదు నెలల్లో ఏఐ సిటీ నిర్మిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.



**హైదరాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. "అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి య-ువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు" అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# దాడిని ప్రోత్సహించింది భారాస కార్యకర్తలే : ఎంపీ చామల

వికారాబాద్ దాడి ఘటనను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులపై దాడులు దురదృష్టకరమని పేర్కొన్నారు.



**హైదరాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** వికారాబాద్ దాడి ఘటనను కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి ఖండించారు. కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులపై దాడులు దురదృష్టకరమని పేర్కొన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకునే యత్నం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. దాడిని ప్రోత్సహించిన వారంతా భారాస కార్యకర్తలుగా గుర్తించినట్లు వెల్లడించారు. కేటీఆర్.. తమ కార్యకర్తలను రెచ్చగొట్టి భూసేకరణ ప్రక్రియను ఆపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ఆయన ఏం సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. అధికారులపై దాడికి పాల్పడ్డ కారకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# ఏపీలో డిప్యూటీ స్పీకర్, చీఫ్విప్, విప్ల నియామకంపై సర్వత్రా ఆసక్తి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం కొనసాగుతోంది. తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి హాజరయ్యారు.




**అమరావతి, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శా-సనసభాపక్ష సమావేశం కొనసాగుతోంది. తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి హాజరయ్యారు. శాసనసభ, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. ఉభయ సభల్లో చీఫ్ విప్, విప్ల నియామకంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిన్న జరిగిన బీఏసీలో సీఎం చంద్రబాబు... చీఫ్విప్, విప్ల ప్రస్తావన తెచ్చారు. శాసనసభలో 9 మంది విప్లను నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. తెదేపా నుంచి ఐదుగురు, జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరికి అవకాశం కల్పిసా-రని తెలుస్తోంది. శాసనసభ డిప్యూటీ స్పీకర్ను నియమించే అవకాశముంది.

# జగన్ అక్రమాస్తుల కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

వైకాపా అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టు లో కీలక పరిణామం చోటు చేసుకుంది.



**దిల్లీ, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** వైకాపా అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సీజేఐ ధర్మాసనం మరో బెంచ్కు మార్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలని తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు గతంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్లపై విచారణ బెంచ్ను మార్చింది. సీజేఐ ధర్మాసనంలో జస్టిస్ సంజయ్కుమార్ సభ్యుడిగా ఉన్నారు. విచారణ ప్రారంభం కాగానే.. ఈ పిటిషన్లు ఆంధ్రప్రదేశ్కు చెందినవి అని జగన్ తరపు న్యాయవాది రంజిత్కుమార్ తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కూడా కొంత సమయం కావాలని సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. ఈ క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అనడంతో రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను మరో ధర్మాసనానికి సీజేఐ బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

# విమాన సర్వీసు రద్దు.. రేణిగుంటలో ప్రయాణికుల ఆందోళన


రేణిగుంట విమానాశ్రయంలో ప్రయాణికులు నిరసనకు దిగారు. ఏఆర్ అలయన్స్ విమాన సర్వీసు రద్దు కావడంతో ఆందోళన చేపట్టారు.



**రేణిగుంట, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** రేణిగుంట విమానాశ్రయంలో ప్రయాణికులు నిరసనకు దిగారు. ఏఆర్ అలయన్స్ విమాన సర్వీసు రద్దు కావడంతో ఆందోళన చేపట్టారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా రద్దు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమానం హైదరాబాద్ నుంచి రేణిగుంటకు ఉదయం 7.15 గంటలకు వచ్చి తిరిగి 8.15 గంటలకు బయల్దేరాల్సింది. విమానం రద్దు చేయడంతో ఉదయం నుంచి వేచి ఉండటంతో ప్రయాణికులు అసహనంతో బైఠాయించిన ఆందోళనకు దిగారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదంటూ మండిపడ్డారు.

# జమిలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధం: సీపీఐ నేత నారాయణ

రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు.



**హైదరాబాద్, నవంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):** రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణవిమర్శించారు. మహారాష్ట్ర, ఝార□ండ్ అసెంబ్లీ ఎన్నికలను ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ఆ రెండు రాష్ట్రాల్లో గెలిస్తే జమిలి ఎన్నికల దిశగా వెళ్లాలని మోదీ చూస్తున్నారన్నారు. ఆ ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని చెప్పారు. మఖ్దూం భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మహారాష్ట్రలో కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తున్నామని.. ఝార□ండ్లో ఒంటరిగా బరిలో నిలిచామని నారాయణ తెలిపారు. వైకాపా అధ్యక్షుడు జగన్ 12 ఏళ్లుగా బెయిల్పై ఉన్నారన్నారు. కోర్టులకు కూడా ఆయన వెళ్లడం లేదని ఆక్షేపించారు. మోదీ, అమిత్ సహకారంతోనే జగన్ బయట ఉన్నారని ఆరోపించారు.తెలంగాణలో కులగణనపై నారాయణ స్పందించారు. దీనిద్వారా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడినవారిని ప్రోత్సహించవచ్చని.. కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి ఎందుకన్నారు. వివాదం కాకుండా కులగణన సులభతరం చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతోనే వారు అధికారులను అడ్డుకున్నారన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పెషల్



## చరిత్రలో నేటి ప్రత్యేకత

- జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవం
- 1842 : భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి గ్రహీత జాన్ స్ట్రట్ జననం (మ. 1919).
- 1866 : చైనా దేశ మొట్టమొదటి అధ్యక్షుడు సన్ యాత్ సేన్ జననం (మ. 1925).
- 1885 : కొప్పరపు సోదర కవుల లో ఒకరైన కొప్పరపు వేంకట సుబ్బరాయ కవి జననం (మ.1932).
- 1896 : విఖ్యాత పక్షిశాస్త్రవేత్త సలీం అలీ జననం (మ.1987).(చిత్రంలో)
- 1918 : ఆస్ట్రియా స్వాతంత్ర్యదినోత్సవం.
- 1925 : ప్రముఖ చలనచిత్ర నృత్యదర్శకుడు, పసుమర్తి కృష్ణమూర్తి జననం (మ.2004).
- 1946 :భారత స్వాతంత్ర్య సమరయోధుడు పండిత మదన్ మోహన్ మాలవ్యా మరణం (జ.1861)


జాతీయ కుటుంబ


సన్ యాత్ సేన్


వేంకట సుబ్బరాయ కవి


సలీం అలీ


పసుమర్తి కృష్ణమూర్తి


మదన్ మోహన్ మాలవ్యా

రిపబ్లిక్ స్పోర్ట్స్

## ఆ యువ బ్యాటర్ను తుది జట్టులోకి తీసుకోవాలి.. టీమ్ ఇండియాకు ఆసీస్ మాజీ కెప్టెన్ సూచన

*నవంబర్ 22 నుంచి బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో భారత జట్టు యజమాన్యానికి ఆసీస్ మాజీ కెప్టెన్ టిమ్ పైన్ ఓ సూచన చేశాడు.*




ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరగనున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి సమయం దగ్గరపడింది. నవంబర్ 22 నుంచే ఈ ఐదు టెస్టుల సిరీస్ మొదలవునుంది. ఇప్పటికే భారత జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టు ఆసీస్ తుది జట్టును ప్రకటించింది. తుది జట్టులో ఎవరుంటారనేది టీమ్ ఇండియా ఇంకా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో భారత జట్టు యజమాన్యానికి ఆసీస్ మాజీ కెప్టెన్ టిమ్ పైన్ ఓ సూచన చేశాడు. యువ వికెట్కీపర్ ధ్రువ్ జురెల్ ను తుది జట్టులోకి తీసుకోవాలన్నాడు. ఇప్పటికే భారత్ తరఫున ఆడిన జురెల్.. ఇటీవల భారత్ 'ఎ' తరఫున ఆస్ట్రేలియా 'ఎ'పై రాణించాడు. నాలుగు రోజుల రెండో అనధికార టెస్టులో కీలక ఆటగాళ్లు విఫలం కాగా.. జురెల్ రెండు ఇన్నింగ్స్ ల్లో 80, 60 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు."భారతదేశం తరపున కొన్ని టెస్ట్ మ్యాచ్లలో వికెట్ కీపింగ్ చేసిన వ్యక్తి ఉన్నాడు. అతను ఆడిన మూడు టెస్టుల్లో సగటు 63. అతని పేరు ధ్రువ్ జురెల్. అతను బ్యాటింగ్ చేయడం చూస్తుంటే సుదీర్ఘ ఫార్మాట్లో ఆడే నైపుణ్యాన్ని కలిగి ఉన్నాడని అర్థమైంది. జురెల్ను వికెట్కీపింగ్ బ్యాకప్ కోసం తీసుకొని ఉండొచ్చు. కానీ, అతను ఈ సిరీస్లోలో ఆడకపోతే నేను ఆశ్చర్యపోతాను. ఈ పర్యటనలో అతను తన సహచరులందరి కంటే క్లాస్గా కనిపించాడు. చాలామంది ఆటగాళ్లు మా పరిస్థితులకు అలవాటు పడలేకపోతున్నారు. జురెల్ మాత్రం బాగా ఆడుతున్నాడు. పేస్, బౌన్స్ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అతను చాలామంది ఆస్ట్రేలియా అభిమానులను ఆకట్టుకుంటాడని భావిస్తున్నా. ఆసీస్ బౌలర్లు అతడితో జాగ్రత్తగా ఉండాలి" అని టిమ్ పైన్ వివరించాడు. 23 ఏళ్ల ధ్రువ్ జురెల్ ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్లో అరంగేట్రం చేశాడు. రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టులో 46 పరుగులు చేశాడు. రాంచీలో జరిగిన తర్వాతి టెస్టులో తొలి ఇన్నింగ్స్లో (90), రెండో ఇన్నింగ్స్లో (39లి) పరుగులతో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు

## లవ్ లెటర్లు రాసి ఆయనను వేధించా: మోహన్ లాల్ లవ్ స్టోరీ తెలుసా

**మోహన్ లాల్ కు లవ్ లెటర్స్ రాసి వేధించినట్లు ఆయన భార్య సుచిత్ర తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో ప్రేమ ప్రయాణం గురించి పంచుకున్నారు.**



ఎవరి జీవితంలోనైనా ప్రేమ మధురమే. ప్రేమించి పెళ్లి చేసుకుంటే జీవితమంతా ఆనందమే. అలానే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్లాల్. తాజాగా ఆయన భార్య సుచిత్ర ఓ ఇంటర్వ్యూలో వారి ప్రేమ పెళ్లి గురించి పంచుకున్నారు మోహన్లాల్-సుచిత్రల ప్రేమ ప్రయాణం ఆమె మాటల్లోనే.. 'నేను చేతన్ (మోహన్లాల్)ను మొదటిసారి తిరువనంతపురంలో ఓ పెళ్లిలో చూశాను. ఆ రోజు చేతన్ మెరున్ కలర్ షర్ట్ వేసుకొని కనిపించారు. అంతకు ముందు తెరపై చూడడమే కానీ, ప్రత్యక్షంగా చూడడం అదే తొలిసారి. మా రెండు కుటుంబాలకు కామన్ ఫ్రెండ్స్ ఉన్నారని ఆ పెళ్లిలో తెలిసింది. ఆయన నటించిన తొలి సినిమా 'మజిల్ విరింజ పుక్కల్' చూసినప్పుడు ప్రేమ కలగలేదు. ఆ తర్వాత ఆయన సినిమాలన్నీ చూడడం మొదలుపెట్టా. ఆయనెంత ప్రతిభావంతుడో అర్థమైంది. అప్పటినుంచి ఆయన్ని ఇష్టపడడం మొదలుపెట్టాను. నా పేరు రాయకుండా ఆయనకు ఉత్తరాలు రాయడం ప్రారంభించాను. రోజుకు ఐదు కార్డులు రాసేదాన్ని. ఆయన ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకొని ఆ అడ్రస్ కు లేఖలు రాసేదాన్ని. ఒక్కమాటలో చెప్పాలంటే నా ప్రేమతో ఆయన్ని వేధించాను. ఆయన్ని సుందర కుట్టప్పన్ (అందమైన అబ్బాయి) అని కోడ్ భాషలో పిలిచేదాన్ని. బహుశా ఈ విషయం ఆయనకు కూడా తెలియదేమో. మా అమ్మ నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నప్పుడు చేతన్ గురించి చెప్పాను. కామన్ ఫ్రెండ్స్ ద్వారా మాట్లాడి.. మా పెళ్లి చేశారు' అంటూ సుచిత్ర తన లవ్ స్టోరీని గుర్తుచేసుకున్నారు. వీరిద్దరూ 1988లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్న సంగతి తెలిసిందే. ఇక మోహన్ లాల్ నటించిన సినిమాలను ఉద్దేశించి కూడా మాట్లాడారు. 'ఆయన నటించిన ప్రతి సినిమా చూస్తాను. బాగుంటే బాగుందని.. లేకపోతే లేదని నా అభిప్రాయాన్ని ముక్కుసూటిగా చెప్పేస్తా. ఏదైనా విషయం నచ్చకపోతే.. దానిని చెప్పడానికి మాత్రం అస్సలు ఆలోచించను. ఆయన నటించిన కొన్ని చిత్రాలు చూసి జీర్ణించుకోలేకపోయా. అలా ఎందుకు చేశారనిపించేది' అని చెప్పారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

## 'పుష్ప', 'గేమ్ ఛేంజర్' ప్రమోషన్స్ కు పట్నా, లఖ్‌నవూలే ఎందుకు?

**ప్రస్తుతం తెలుగు హీరోలు ఉత్తరాది ప్రేక్షకులే లక్ష్యంగా సినిమాలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందుకు 'పుష్ప2', 'గేమ్ ఛేంజర్' మూవీలే ఉదాహరణ**




ఒకప్పుడు భారతీయ సినిమా అంటే బయట దేశాల వాళ్లకు బాలీవుడ్ మాత్రమే తెలుసు. కానీ, ఇటీవల ఆ నిర్వచనాన్ని మారుస్తూ దక్షిణాది చిత్రాలు ఇంటా బయటా దుమ్ము దులుపుతున్నాయి. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి', 'కేజీయఫ్', 'విక్రమ్' వంటి చిత్రాలకు ఉత్తరాది ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. త్వరలో రాబోతున్న సినిమాలు కూడా ఆ దిశగా ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నాయి. అందుకు ఉదాహరణ 'పుష్ప2' 'గేమ్ ఛేంజర్స' అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప2: ది రూల్. రష్మిక కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. సరైన ప్రచారం లేకపోయినా 'పుష్ప' మొదటి భాగం నార్త్ ప్రేక్షకులతో నాగినీ డ్యాన్స్ చేయించింది. పుష్పరాజ్ శ్వాగ్కు బాలీవుడ్ ఫిదా అయిపోయింది. ఎన్నో అంచనాల మధ్య విడుదలవుతున్న 'పుష్ప2'ను అందుకు తగినట్లే ప్రచారం చేయాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పట్నాలో ట్రైలర్ విడుదల వేడుకను నిర్వహిస్తున్నారు. అంతేకాదు, కోల్కతా, ముంబయితో పాటు, కోచి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ఈవెంట్స్ ప్లాన్ చేశారు. బాలీవుడ్ మీడియాకు ఇంటర్వ్యూలు కూడా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో బన్నికి అభిమానగణం బాగానే ఉంది. దీంతో ఇతర రాష్ట్రాలు, భాషలపై పెట్టారు. ఓవర్సీస్, ఇండియాలోనూ ఒకేసారి విడుదల చేయాలన్న ఉద్దేశంతో డిసెంబరు 6న అనుకున్న తేదీని ఒకరోజు ముందుకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. 'గేమ్ ఛేంజర్' కూడా అదే బాటలో పయనిస్తున్నాడు. శంకర్ దర్శకత్వంలో రామ్చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. 'తో చరణ్కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. అంతకుముందే ఆయన నటించిన పలు చిత్రాలు హిందీలో డబ్ అయి, యూట్యూబ్ వేదికగా అలరించాయి. సంక్రాంతి కానుకగా జనవరి 10న 'గేమ్ ఛేంజర్'%జష్ట్రుఅస్త్రవతీ% విడుదల కానుండగా, టీజర్ను తాజాగా లఖ్నవూ వేదికగా విడుదల చేశారు. రామ్చరణ్, ఎస్ జే సూర్య, కియారా అద్వాణీ సహా నిర్మాత దిల్ రాజు స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ట్రైలర్ విడుదల వేడుకతో పాటు, బాలీవుడ్ మీడియాతో చిట్చాట్లు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. విడుదలకు ఇంకా సమయం ఉండటంతో మరిన్ని ప్రచార కార్యక్రమాలను నార్త్ ఇండియాలో నిర్వహించేందుకు రూట్ మ్యాప్ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అంధం

జుట్టు పెరగడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో ఒకటి ఆయిల్ మసాజ్ కూడా. నూనెని తలకి అప్లై చేస్తే ఉపయోగం ఉండదు. నూనెని రాయడం వల్ల జుట్టుకి చాలా లాభాలు ఉన్నాయి. వెంట్రుకలు పొడిబారడం వల్ల తెల్ల రంగులోకి మారతాయి. అయితే, ఆయిల్ మసాజ్ చేయడం వల్ల తేమ అంది సమస్య తగ్గుతుంది. ఇలా నూనె రాస్తే జుట్టు మెరుస్తూ మృదువుగా మారుతుంది. అందుకోసం కొన్ని నూనెలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.



## ఏం చేసినా జుట్టు పెరగట్లేదా.. నూనెలో 5 చుక్కలు దీనిని కలిపి రాస్తే ఒత్తుగా పెరుగుతుంది





### లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్..




లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇందులోని బయోయాక్టివ్ సమ్మేళనాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నూనెని నేరుగా కాకుండా మిగతా నూనెలతో కలిపి రాస్తే జుట్టుకి లాభాలు ఉంటాయి. దీని వల్ల జుట్టుకి అనుకున్న విధంగా ఫలితాలు అందుతాయి. దీనిని రాయడం వల్ల చాలా లాభాలున్నాయి. లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ రాయడం వల్ల జుట్టు పెరుగుతుందని ఎలుకలపై జరిగిన పరిశోధనల్లో తేలింది. ఈ నూనె చర్మంలోకి చొచ్చుకుపోయి బాగా పనిచేస్తుంది. ఈ ఆయిల్ బట్టతల, జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

### యాంటీ మైక్రోబయల్..




లావెండర్ ఆయిల్లో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. దీనిని రాయడం వల్ల బ్యాక్టీరియా, శిలీంధ్రాలు పెరగకుండా నిరోధిస్తాయి. జుట్టు, స్కాల్ప్కి అప్లై చేసినప్పుడు ఇది సాధారణ జుట్టు స్కాల్ప్ సమస్యలకి చెక్ పెట్టొచ్చు. దీని వల్ల దురద, చుండ్రు, ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. దీంతోపాటు ఇందులోని గుణాల కారణంగా తలలోని పేలు దూరమవుతాయి. స్కిన్ ఇన్ఫ్లమేషన్ దూరమవుతుంది. దీని సువాసన మైండ్ని రిలాక్స్ చేస్తుంది.

### ఎలా వాడాలి..



లావెండర్ ఆయిల్ని నేరుగా అలానే రాయకూడదు. క్యారియర్ ఆయిల్, కొబ్బరినూనె, జొజొబా ఆయిల్ వంటి ఆయిల్స్‌లో ఏదైనా ఓ నూనెని తీసుకుని అందులో 5, 6 చుక్కల లావెండర్ ఆయిల్ కలపాలి. తలస్నానం చేసే ముందు రోజు ఈ నూనెని జుట్టుకి బాగా రాసి మసాజ్ చేయండి. రాత్రంతా అలానే ఉంచండి. లేదా తలస్నానం చేయడానికి అరగంట ముందైనా ఈ నూనె రాయండి. అరగంట తర్వాత తలస్నానం చేయండి. దీనిని వారానికి ఓ సారైనా చేస్తే జుట్టు రాలడం తగ్గి పెరుగుతుంది.

### షాంపూలో..



అదే విధంగా..ఈ ఆయిల్ని మనం వాడే షాంపూలో ఒకట్రెండు చుక్కల ఆయిల్ వేసి బాగా మిక్స్ చేయండి. తర్వాత జుట్టుకి రాయండి. తలస్నానం చేయండి. దీని వల్ల కూడా మంచి లాభాలు ఉంటాయి. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. జుట్టు సమస్యలు దూరమవుతాయి.

### హెయిర్ మాస్క్..



దీనిని హెయిర్మాస్క్లా కూడా వాడొచ్చు. మనం ఏదైనా మాస్క్ వేసుకున్నప్పుడు అందులో కూడా లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి రాసుకోవచ్చు. సీరమ్‌లో కూడా కలిపి రాయొచ్చు. దీని వల్ల కూడా మంచి లాభాలుంటాయి.

గమనిక :నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.